రెండు దశాబ్దాలైనా ప్రారంభానికి నోచుకోని విశ్రాంతి భవనం

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామానికి వచ్చే భక్తుల కోసం లక్షలాది రూపాయలు నిధులతో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన భక్తుల విశ్రాంతి భవనం నేటికీ ప్రారంభం కాకపోవడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటువంటి క్షేత్రంలో కనీస భక్తులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతుండగా 2004లో పార్లమెంట్ సభ్యులు కిల్లి కృపారాణి నిధులు విడుదల చేసి నిర్మాణాలను చేపట్టారు. నేటికీ ఆ భవ నం ప్రారంభం కాకపోవడం అనేక ప్రాంతాల నుండి వచ్చేవారు అనేక విమర్శలు చేస్తున్నారు కనీసం గ్రామంలో భక్తులకు అత్యవసర సమయాల్లో మలమూత్ర విసర్జనకు అనేక ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఈ భవనం ప్రారంభిస్తే భక్తులకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కొంత ఊరట కలిగిస్తుందని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం దీనిని పరి శీలించి భక్తులు అంకితం చేస్తారని అనేక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సీఎం సహాయ నిధి నుంచి రూ.2 లక్షలు అందించిన ఎమ్మెల్యే ఎంజిఆర్

విశాలాంధ్ర-హిరమండలం/ పాతపట్నం: నియోజక వర్గం ఎల్ ఎన్ పేట మండలంలో గల కరక వలస గ్రామ పంచాయతీ, చెందిన కరేపాటి ఝాన్సీ ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించారు. కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ శాసనసభ్యులు మా మిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగా ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తు చేపించి ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2,00,000/-రూ పాయిలు చెక్ ను తన భర్త కరేపాటి దుర్గాప్రసాద్ కి ఆదివారం పాత పట్నం టీడీపీ క్యాంప్ కార్యా లయంలో అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి, సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియ జేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సి ఎం రిలీఫ్ పండ్ నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

భూ తగాదాలో తమ్ముడిని చంపిన అన్న

విశాలాంధ్ర-నందిగాం: శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం, కామదేనువు గ్రామానికి చెందిన తవిటి నాయుడు(35) అన్నతో భూమి తగాదాలో వాగ్వివాదానికి దిగి హత్యకు గురయ్యారు. ఆదివారం మృతుడు తన పంట పొలంలో తన అన్నయ్య ధర్మారావు తో తగాదా పడ్డారు. దీంతో వారిద్దరి మధ్య మాటా మాటా పెరిగి క్షణికావేశంలో అన్న ధర్మారావు, తవిటి నాయుడు పై గడ్డపారతో బలంగా తలపై దాడి చేయడంతో అక్కడకక్కడే తవిటి నాయుడు కుప్పకూలిపోయాడు. ఈ సంఘటనపై నందిగాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో పుట్టెడు సమస్యలు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో పుట్టెడు సమస్యలతో గ్రామం కొట్టుమిట్టాడుతుంది శతాబ్దాల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం అనేక ప్రభుత్వాలు నేతలు మారుతున్న శ్రీముఖలింగం తలరాత మారలేదని పలువురు మేధావుల అభిప్రాయ వ్యక్తపరిచారు. ప్రభుత్వపరంగా ఈ గ్రామానికి ప్రత్యేక నిధులు లేకపోవడంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది మూడు దశాబ్దాల క్రితం అనేక ప్రాంతాల నుండి ఇక్కడ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుకొనుటకు వస్తున్న విద్యార్థుల కోసం 1983-84 లో నాటి శాసనసభ్యులు దివంగత శిమ్మ ప్రభాకర్ రావు నాటి జిల్లా పరిషత్ చైర్మన్ బగ్గు లక్ష్మణరావు సూచనల మేరకు ఇక్కడ బాలుర వసతి గృహం మంజూరు చేశారు. నేటికీ మూడు దశాబ్దాలు పూర్తయిన సొంత భవనము లేక అద్దె కొంపలో కాలం గడుపుతున్నారు పిల్లి పిల్లలు పెట్టినట్లు ఇల్లు తిరిగినట్లు కొన్ని సంవత్సరాలు భవనాలు మార్చడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు పరిశీలించి వసతి గృహానికి సొంతభమున ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

శివారు భూములకు వంశధార జలాలు అందించాలి

విశాలాంధ్ర-మందస: ఇచ్ఛాపురం నియోజకవర్గం శివారు భూముల వరకు వంశోద్ధార జలాలు అందించాలని సాధన కమిటీ నాయకులు అన్నారు. ఆదివారం మండలం హరిపురంలో రైతులతో వంశ ధార సాగునీరు సాధన కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతు బైరి శెట్టి గున్నయ్య మాట్లాడుతూ వంశధార జలాలు సాధన కోసం వంశధార సాగునీరు సాధన కమిటీ తో కలిసి పని చేస్తామని అన్నారు. గ్రామ రైతాంగం పిలుపు మేరకు రైతులందరూ కలిసి పనిచేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అధ్యక్షులు మార్పు మన్మధరావు, ఉపాధ్యక్షులు ధర్మార్పు వెంకట్రావు, నల్ల హడ్డి మాస్టర్, కొర్ల హేమరావు చౌదరి, వాయలపల్లి మాధవరావు,దుంపల వైకుంఠ రావు, ఉగ్ర పిల్లి సోమ నాదం, కొర్నాన గంగాధర్ మాస్టర్ గారు, గున్న మోహనరావు, గున్న మురళి, దేవాడ నారా యణ, కొవ్వూరుదశరధి,వాయిలపల్లి పాపారావు, నర్సింగనాధ సాబాతో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డబార సింగి రిజర్వాయర్‌లో మునిగి డిగ్రీ విద్యార్థి మృతి

విశాలాంధ్ర-మందస: మండలం భోగా బంధ పంచాయతీ కొంటా సాయి గిరిజన గ్రామానికి చెందిన 16 సంవత్సరాలు వయస్సు గల డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న సవర మంజు సమీపంలో ఉన్న డబారసింగి రిజర్వాయర్ లో ప్రమాదవసత్తు జారిపడి మునిగిపోయి మృత్యు వాత పడ్డారు. గిరిజన విద్యార్థి శనివారం సాయంత్రం రిజర్వాయర్ వద్దకు పశువులను మేతకు పట్టుకు వెళ్లి ప్రమాదవ సత్తు రిజర్వాయర్ లో జారిపడి మునిగిపోయాడు. సవర మంజు వలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఇటీవల ప్రవేశం పొందారు. కుమారుడు మరణించడంతో తల్లిదండ్రులు సవర సుబ్బారావు సవర రొయ్య బారి కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు. తమ కుమారుడు ఉన్నత చదువులు చదివి ఉద్యోగం చేసి తమ జీవనోపాధికి ఉప యోగ పడతాడని ఆశించామని ఇలా మరణిస్తాడని ఊహించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశా రు. గిరిజన విద్యార్థి రిజర్వాయర్ లో మునిగి మరణించడంతో తోటి విద్యార్థులు బంధువులు స్నేహి తులు కన్నీరు మున్నీరై రోదిస్తున్నారు ఈసంఘటన గిరిజన గ్రామాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి.

వాస్తవాలకు నిలువుటద్దం..'విశాలాంధ్ర' పత్రిక

ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: సమాజంలో జరిగే వాస్తవ సంఘటనలకు నిలువుటద్దం విశాలాంధ్ర దినపత్రిక అని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. ఆదివారం పోలాకి మండలం మబగాం గ్రామంలోని ఎమ్మెల్యే, రమణమూర్తి స్వగృహంలో విశాలాంధ్ర దినపత్రిక 73వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నరసన్నపేట మండల విశాలాంధ్ర దినపత్రిక రిపోర్టర్, టి.వి.చంద్రమోహన్ దేవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, రమణమూర్తి కేక్ కట్ చేసి, రిపోర్టర్లకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని పత్రికలు వాస్తవాలను వక్రీకరించి వ్రాసే తరుణంలో వాస్తవ పరిస్థితులను నిర్భయంగా వ్రాసే పత్రిక విశాలాంధ్ర అని తెలిపారు. లాభాపేక్ష లేకుండా కేవలం చందాదారుల సహకారంతో నిజాలను అక్షరరూపంలో అందించే దినపత్రిక విశాలాంధ్ర అని, విశాలాంధ్ర పత్రిక 73వ వార్షికోత్సవం సంధర్భంగా పత్రిక యాజమాన్యానికి, ఎడిటర్లకు, సబ్-ఎడిటర్లకు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లకు, మండల రిపోర్టర్లకు, పత్రిక కార్మిక వర్గానికి హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సనపల రమేష్, పోలాకి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండల రిపోర్టర్లు, వై.కాంతారావు, భీమారావు, రవి పాల్గొన్నారు.

కుద్దిరాంలో సత్యసాయి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఆమదాలవలస: శ్రీ సత్య సాయి సేవా సమితి మెట్టక్కివలస వారు భగ వాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జన్మదినోత్సవ వేడుకలో భాగముగా కుద్దిరాం గ్రామాన్ని గ్రామ సేవ మహా యజ్ఞ గ్రామము గా ఎంపిక చేసారు. ఆదివారం గ్రామంలో జిల్లా అధ్యక్షులు సూర రామచంద్ర రావు, జ్యోతి ప్రజ్వలన చేసి మెడికల్ క్యాంపు ప్రారంభించారు. ఆ గ్రామ గ్రామ సేవ మెసెంజర్ ఆకెళ్ళ రామలక్ష్మి, సమితి కన్వీనర్ కన్నేపల్లి వెంకట కామావ ధానులు, బాలవికాస్ కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా సేవాదళ్ సమన్వయకర్త పప్పల నాగేశ్వరరావు, స్కిల్ డెవల ప్మెంట్ సమన్వయకర్త బోయిన్ నరసింహమూర్తి వైద్య సేవకు సుమారు 120 మందికి సేవలను అందించారు. వైద్య శిబిరంలో వైద్య సలహాలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. డాక్టర్ తాతయ్యలు, డాక్టర్ అనిత, డాక్టర్ బి సాయికిరణ్ డాక్టర్ రుషికేశ్ వైద్య సేవలు అందించిన వారిలో ఉన్నారు. ఈ కార్య క్రమంలో సమితి స్టడీ సర్కిల్ ఇంచార్జ్ కే మల్లేశ్వర రావు, సేవాదళ్ కోఆర్డినేటర్ ఎస్ జి రమణ, యూత్ కోఆర్డినేటర్ బి దామోదర్ పట్నాయక్, జూనియర్ వెటర్నరీ డాక్టర్ జి మల్లేశ్వరరావు, హిరమండలం వృద్ధాశ్రమం ఇన్చార్జి కే ప్రహ్లాద రావు, ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ యోగేశ్వర పట్నాయక్, సేవాదళ్ బగాది విశ్వనాథం, ఆకెళ్ళ శేషగిరి శాస్త్రి, పెద్దబాబు, రహీం ద్రబాబు, కే గంగాధర్, రాజ్యలక్ష్మి కె కళారాణి, ప్రభ తదితర సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

హామీలను ఎప్పట్లోగా అమలు చేస్తారు..!

- కూటమి ప్రభుత్వంపై మండిపడుతున్న సిపిఎం నాయకులు
- ప్రజలకు అప్పులు తప్ప ఆదాయం లేని పరిస్థితి ఏర్పడిందని విమర్శలు

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఎప్పట్లోగా అమలు చేస్తారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. మోహనరావు జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు ప్రశ్నించారు. టెక్కలి మండలం జక్కర పేటలో సిపిఎం మండల కన్వీనర్ కొల్లి ఎల్లయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కరపేటలో మొదట ర్యాలీ అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలన ఏడాదిలో ఏ మాత్రము సంతృప్తికరముగా లేదని, జనంకు అప్పులు తప్ప ఆదాయం లేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని, జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, జీడి బోర్డు ఏర్పాటు చేస్తామని, వంశధార నిర్వాసితులకు స్పెషల్ ప్యాకేజీ ఇస్తామని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి చివరి భూముల వరకు నీరు అందిస్తామని, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని చేసిన వాగ్దానాలు ఒక్కటి కూడా ఎందుకు అమలు చేయలేక పోయారో...రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు.అచ్చెన్నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని వారు కోరారు. జిల్లాలో ఐటిడిఎ లేకపోవడం వలన గిరిజనులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, గిరిజనుల భూము లను గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమిం చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల పండించిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం జీసిసి ద్వారా కొనుగోలు చేయక పోవడంతో గిరిజనులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .జీడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో జీడి రైతులు తీవ్రంగా దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వంశధార రిజర్వాయర్ పూర్తిచేసి చివరి భూముల వరకు రెండు పంటలకు నీరు ఇవ్వాలని, నేరడి వద్ద బ్యారేజీ నిర్మించాలని డిమాం డ్ చేశారు. జిల్లా సస్యశ్యామలం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలని, రిమ్స్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమ మైనింగ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో భూ దోపిడి ఆపాలని, సముద్రతీర ప్రాంతాన్ని కార్పొరేట్లకు కట్టపెట్టొద్దని వారు డిమాండ్ చేశారు. కోడురామ్మూర్తి స్టేడియం నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక పోతే ప్రజలు మద్ద తుతో ఉద్యమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమా వేశంలో సిపిఎం మండల కన్వీనర్ కొల్లి ఎల్లయ్య, సిపిఎం పార్టీ నాయకులు హనుమంతు ఈశ్వరరావు, బి వాసుదేవరావు ఊర్జాన లక్ష్మణరావు, దుర్గాప్రసాద్ బొంతు అప్పారావు, బందపల్లి రవి హరీష, బొంతు నరసమ్మ, సుబ్రమణ్యం, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు చేయకు చింతాడ నాలుక కోస్తా : శివ్వాల

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని చిగురవలస గ్రామంలో ప్రభుత్వ అధికారులు అక్రమంగా నిర్మించిన నివాస షెడ్లు కూల్చివేత పై చింతాడ రవికుమార్ చేసిన తప్పుడు ప్రచారాలను కండిస్తూ మండల టీడీ పీ అధ్యక్షులు అంబళ్ల రాంబాబు అధ్యకతన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ శివ్వాలా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆకలి తీర్చటానికి అన్న స్వర్గీయ ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన టీడీపీ పార్టీలో అక్రమాలకు ఏనాడూ అవకాశం లేదని, అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లు బండిలా ముందుకు సాగె మా ప్రభుత్వం పై ప్రజల అభిమానాలు చూసి ఓర్వ లేక చేసే తప్పుడు ప్రాలాపన అని అన్నారు. మొరోసారి మా కార్యకర్తల పైగాని, మా నాయుకుల పైన గాని తప్పుడు ప్రచారాలు చేస్తే నాలుక కోస్తా చింతాడ అన్నారు. అనంతరం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు మాట్లాడుతూ రౌడీయజం మి నైజం, గత ప్రభుత్వంలో టెలికపెంట గ్రామంలో ఒక పేద ఒంటరి మహిళ చిన్నమ్మడు నివాసం జేసీబీ తో మి కార్యకర్తలు కూల్చినప్పుడు ఎక్కడ దాగున్నావు. ఆరోజు మీరూ చేసిన దందాలను గమనించిన ప్రజలు మి నాయుకులను ఇంట్లో కూర్చుండబెట్టారు ఇంకా సిగ్గు లేదా.....! అన్నారు. ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకుంటావు తస్మాత్ జాగ్రత్త: అన్నారు. ముందుగా రాంబాబు మాట్లాడుతూ కక్ష సాధింపులకు మా నాయుకుల ఆలోచనలకు వ్యతిరేకమని, మీరు చేసిన కక్షపురిత రాజకీయాలు మీకు 11 సిట్లకు పరిమితం చేశాయని అన్నారు. మీ ఉనికి కాపాడుకోవటానికి తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోనేదే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల రామా రావు, వెంకటరావు, కోర్ను నారాయణ, టీడీపీ మండల యువత అధ్యక్షులు దవళ సింహాచలం, కొమనాపల్లి రవి, పల్లి రాము, పెడడా మనమ్మ, బసవ ఉమా మహేశ్వర రావు పలువురు టీడీపీ నాయుకులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర -శ్రీకాకుళం:నేడు(సోమవారం)ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వ హించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meeko sam. ap.gov.in* (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల నమో దు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమా చారం గూర్చి తెలుసుకోవాలంటే ѐ1100ѐ (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

సాఫ్ట్ బాల్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలుగా రవికుమార్, శ్రీనివాసరావు ఎన్నిక

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి లుగా ఆమదాలవలస శాసన సభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవి కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఉన్న క్రిస్టల్ ప్యాలెస్ లో ఆదివారం రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం వివరాలు వైస్ ప్రెసిడెంట్ సి హెచ్ కామేశ్వరి (నెల్లూరు) స్టేట్ సెక్రటరీ సూర శ్రీనివాస్(శ్రీకాకుళం), జాయింట్ సెక్ర టరీ ఏ. నాగ రాంప్రసాద్(ఈస్ట్ గోదావరి), పి సంపత్ రెడ్డి (గుంటూరు), సీఈఓ వెంకటేశ్వర్లు (అనం తపురం), ఏం వి రమణ కన్వీనర్ (శ్రీకాకుళం)డి. నరసింహ రెడ్డి (గుంటూరు) ఆర్గనైసింగ్ సెక్రటరీలను ఎన్నుకున్నారు. ఈ ఎలక్షన్ కి ఎలక్షన్స్ ఆఫీసర్ గా రిటైర్డ్ జడ్జి పప్పల జగన్నాధరావు, ఇండియా ఫెడరేషన్ సెక్రటరీ అఫ్ సాఫ్ట్ బాల్ ప్రవీణ్ ఆరోరా సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను సాఫ్ట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి లు మాట్లాడుతూ రాష్ట్రంలో సాఫ్ట్బాల్ క్రీడకు ఎంతో ఆదరణ ఉందని, భవిష్యత్తులో సాఫ్ట్ బాల్ లో మరిన్ని రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి క్రీడాభివృద్ధికి తోడ్పడతామన్నారు. ఇప్పటికే క్రీడాకారులకు దుస్తులు అందించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో వాళ్ల పాల్గొనే పోటీలకు నగదు ప్రోత్సాహం కూడా అందిస్తూ వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు.

ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనేదే కూటమి లక్ష్యం

- మంత్రి అచ్చెన్నాయుడు.

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: రాష్ట్రంలో ప్రతి కు టుంబం సంతోషంగా ఉండాలనేదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మం త్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివా రం నిమ్మడలో తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి వినతలు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధించి అధికారులతో ఫోన్లో మాట్లాడి అప్పటికప్పుడు సమస్యలను పరిష్కారం చూపారు. వీలైనంత త్వరగా ప్రజలకు మేలు చేసె విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. విధులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన మెరుగుపడే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రీతిలో మౌలిక వసతులు కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువతను అంధకారంలోకి నెడుతున్న కూటమి ప్రభుత్వం

వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని యువతను అంధకారంలోకి నెడుతుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. ఆదివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి యువతకు మొండిచేయి చూపుతుందని తెలిపారు. వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పిలువు మేరకు ఈ నెల 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని శ్రీకాకుళంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 10గంటలకు జ్యోతిరావు పూలే విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకూ శాంతియుత ర్యాలీ నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే వెనక్కి తగ్గేది లేదని, జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని, విజయవంతం చేయాలని కృష్ణదాస్ కోరారు.

వై.కె.పి క్రికెట్ టోర్నమెంట్ విజేత సత్యవరం

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని సత్యవరం గ్రామంలో గత పది రోజుల నుండి నిర్వహిస్తున్న యగళ్ళ కృష్ణప్రసాద్(సంతు) మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలుగా వైకెపి 11సత్యవరం క్రీడాకారులు నిలిచారు. ఆదివారం జరిగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో సత్యవరంతో పెద్దపాడు క్రికెట్ క్రీడాకారులు తలపడ్డారు. ఈ పోటీల్లో సత్యవరం టీమ్ సభ్యులు విజేతలుగా నిలువగా, పెద్దపాడు టీమ్ సభ్యులు రన్నర్‌లుగా నిలిచారు. విజేతలకు ఎంపిపి, ఆరంగి మురళీధర్ ట్రోఫీ అందచేసి, అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు యాళ్ళ చిన్ననర్సునాయుడు, యగళ్ళ హేమంత్, ఇప్పిలి నీలంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒడియా మాట్లాడే కమ్యూనిటీలు ఏకం కావాలి

విశాలాంధ్ర-కవిటి: ఒడియా మాట్లాడే అన్ని కమ్యూనిటీలు ఐక్యం కావాలని ఒడియ కమ్యూ నిటీ నాయకులు భీమారావు రౌలో, దేవరాజు సాహు అన్నారు.ఈ మేరకు ఆదివారం సిలగాం గ్రామ శివారులలో గల జమేదారిపుట్టుగ లో ఒడియ మాట్లాడే కమ్యూనిటీ నాయకులతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఒడియా మాట్లాడే కమ్యూనిటీ నాయకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నియోజకవర్గ స్థాయిలో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గంలో సుమారు 76వేలు ఓటర్లు ఒడియా కమ్యూనిటీలు కలిగి ఉన్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో రమేష్ మహంతి, హరికృష్ణ బిసాయి, కిషోర్ పాడి, ప్రకాష్ మండల, భాస్కర్ పాడి, ఎన్.లక్ష్మీనారాయణ, రవి ప్రధాన్, బద్దాయి మురళి, బెహరా తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో వరం : మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఆర్ సి ఎం ఆర్ ఎఫ్) పథకం పేదలకు ఎంతో వరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడలో తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం 17 మంది కి సంబంధిత 12,19,743 రూపాయలు మొత్తాన్ని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధ ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేద లు ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెక్కులు

మామిడి పండ్ల ధరల నియంత్రించాలి

ప్రజా న్యాయవాది బొడ్డేపల్లి మోహనరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మామిడి పండ్ల ధరల విషయంలో నియంత్రణ చేయా లని ప్రజా న్యాయవాది బొడ్డేపల్లి మోహన్ రావు సం బంధిత అధికారులను కోరారు. ప్రత్యేకంగా జిల్లా ఉన్నతాధికారి, అగ్రికల్చరల్ ప్రోడక్ట్ అధికారులు, ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు చొరవ చూపి ప్రజారోగ్యాన్ని కాపాడాలన్నారు. చిత్తూరు, తమిళనాడు ప్రాంతాల్లో తోతాపురి, నీలా, ఆల్ఫోనో, బెనీషా, మల్లిక, తదితర పేర్లతో బంగినపల్లి మామిడిపండు పోలిన మామిడి పండ్లు వేల ఎకరాల్లో సాగవతున్నాయి. కొన్ని లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కొనుగోలు సమస్యల వలన రైతులు రోడ్ ఎక్కడంతో ప్రభుత్వం స్పందించి కిలో 8 రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని ఫ్రూట్ జ్యూస్ ఫ్యాక్టరీలను ఆదేశించారు. ప్రభుత్వం తరఫున మరో నాలుగు రూపాయలు రాయితీ ఇవ్వనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారు. స్థానికంగా పరిశీలిస్తే బంగినపల్లి మామిడి పండ్లు రేట్లు రకరకా లుగా వ్యాపారులు నిర్ణయించి విక్రయాలు చేస్తున్నారు. స్థానికంగా చిత్తూరు పండ్లు పేరున వంద రూపాయలకు రెండు కేజీలు, ఉలవపాడు ప్రాంతానికి చెందిన పండ్లని కేజీ రూ.100 కు మాత్రమే అని వ్యాపారులు ఖరాకండిగా చెబుతూ వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మామిడిపండ్ల ధరలను నియంత్రించే అధికారులు అటువైపుగా దృష్టి సారించి వినియోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అంతేకాకుండా తోటలో కోసిన తరువాత ఇక్కడకు రవాణాపై వచ్చేసరికి మూడు నాలుగు రోజులు పడుతుంది. ఈ కారణంగా బాక్సులలో ఉన్న పళ్ళు రగిడి టెంక నుంచి పురుగులు రావడం కారణంగా ప్రజారోగ్యం పాడవుతుంది. ఆహార భద్రతా అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు వీటిని నియంత్రించాలని మోహన్ రావు కోరారు.

దాహం.. దాహం... మహా ప్రభో...!

- మేజర్ పంచాయతీలో మంచినీటి కష్టాలు.
- ఆది ఆంధ్ర వీధులలో త్రాగునీటి కోసం మహిళలు నిరసన.
- త్రాగునీరు మహా ప్రభో... అని వేడుకుంటున్న స్థానిక ప్రజలు.
- జలజీవన్ మిషన్ పై ప్రభుత్వం నిర్లక్ష్యం.
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నియోజకవర్గంలో నీటి కష్టాలు
- మంత్రి మాట లెక్కచేయని అధికారులు.

విశాలాంధ్ర-టెక్కలి: మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ ఆది ఆంధ్ర వీధిలలో కొన్ని రోజుల నుండి త్రాగునీటి కోసం గగ్గోలు పెడుతున్నారు. త్రాగడానికి బిందెడు మంచినీళ్ల రాక.. దాహం.. దాహం..మహా ప్రభో అంటూ అవస్థలు పడుతున్నారు. ఆది ఆంధ్ర వీధిలో ఆదివారం త్రాగునీరు కొళాయిలు వద్ద త్రాగునీటి కోసం మహిళలు బిందెలు, బకెట్లతో నిరసన చేపట్టారు. మేజర్ పంచాయతీలో త్రాగునీటి కోసం ఇలాంటి కష్టాలు ఎదుర్కొంటే మరి గ్రామాల పరిస్థితి ఏంటోనని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మాకు కొళాయిలు ద్వారా త్రాగునీరు ఎప్పుడు అందిస్తారు అంటూ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గుక్కెడు నీళ్లు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ మా గోస ఎవరు పట్టించుకుంటున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు త్రాగునీరు కష్టం లేకుండా ఉండేందుకు జల జీవన్ మిషన్ ఏర్పాటు చేసిందని, కానీ టెక్కలిలో మాత్రం అది అధికారులు సక్రమంగా నిర్వహించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. పేద ప్రజలకు త్రాగునీరు అందించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని స్థానికులు విమర్శిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వివిధ శంకుస్థాపన కార్యక్రమాలకి వచ్చే సమయంలో పేద ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మాటలు చెబుతున్నారే తప్ప.. అవి నెరవేరడం లేదంటూ గుసగుసలాడుకుంటున్నారు. ఎండాకాలం వచ్చిన వెంటనే మంత్రి అచ్చన్న అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఏ వీధిలో కూడా త్రాగునీరు కష్టాలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించినప్పటికీ అధికారులు మాత్రం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట లెక్కచేయకుండా తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేస్తూ వెళ్ళిపోతున్నారంటూ స్థానిక వీధివాసులు అంటున్నారు. ఇప్పటికైనా మంత్రి, ఉన్నత అధికారులు మేజర్ పంచాయతీ త్రాగు నీటి కష్టాలు పై స్పందించి, ఆది ఆంధ్ర వీధిలో ఉన్న ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజలు కోరుకుంటున్నారు.

యువతపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: యువత పోరు కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయాలని ఆమదాలవలస నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. ఆమదా లవలస నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో నియో జకవర్గ యువజన విభాగం నాయకులతో సోమవారం నిర్వహించే కార్యక్రమం యొక్క సన్నాహక సమావేశం జరిగింది. ప్రభుత్వం యువతకు 20 లక్షల ఉద్యోగా లు కలిపిస్తాం అంతవరకు ఒక్కొక్కరికి నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి ఇస్తాం అని సమ్మపలికి, ఇ ప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చేదిలేదు లేదు అని చంద్రబాబు అనడం యువతను మోసం చేయడమే అని రవికుమార్ అన్నారు. సోమవారం జరగబోయే యువత పోరు కార్యక్రమానికి యువకులు ఉదయం 10 గంట లకు శ్రీకాకుళం కలెక్టర్ ఆఫీస్ దరిలో గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్దకు చేరుకోవాలని చింతాడ రవి కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండ ల వైస్ ఎంపీపీ ప్రతినిధి వండాన సూరపు నాయుడు వైసీపీ జిల్లా ఇంటెలెక్చువల్ విభాగం అధ్యక్షు లు కొప్పల ఈశ్వరరావు, వైసీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు బట్న సత్యన్నారాయణ, సరుబుజ్జిలి మాజీ జెసిఎస్ కన్వీనర్ అత్తులూరి రవికాంత్, వైసీపీ నియోజకవర్గ డాక్టర్స్ విభాగం అధ్యక్షులు దానేటి రామ్మోహన్, ఆమదాలవలస నియోజకవర్గ నాలుగు మండలాలు, మున్సిపాలిటీ యువజన మరియు విద్యార్థి విభాగం నాయకులు సరుబుజ్జిలి సర్పంచ్ బొడ్డేపల్లి హరి, దన్నాన అజయ్ కుమార్, మామిడి శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, హేమంత్ కుమార్, బస్వా అనం త్, దేవకోట ఈశ్వరరావు, బండి మహే ష్, బలరాం, లోకేష్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవతమైన సమాజాన్ని నిర్మిద్దాం

- ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్
- ఘనంగా ఒలింపిక్ దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : చిన్న వయసులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకుంటూ, దానికి క్రమశిక్షణ తోడైతే మంచి క్రీడాకారులుగా పేరు ప్రఖ్యాతలు సాధిస్తారని ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒలింపిక్ డే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్ వద్దనున్న పొట్టి శ్రీరాములు జంక్షన్ నుంచి శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియం వరకు ఈ ప్రత్యేక పరుగు సాగింది. అనంతరం స్టేడియం ఆవరణలో జరిగిన క్రీడాకారులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజూ ఒక గంట క్రీడలకు కేటాయిస్తే ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు దోహదం కాగలమని చెప్పారు. క్రీడలకు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఎం.వి. పద్మావతి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య సలహా దారు పి.సుందరరావు, జిల్లా ఒలింపిక్ కార్యదర్శి ఎం.సాంబమూర్తి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కే శ్రీధర్, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ బివి రమణ, స్విమ్మింగ్ ఫూల్ అసోసియేషన్ అధ్యక్షులు హారిక ప్రసాద్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిట్టి నాగభూషణ్, జిల్లా ఒలింపిక అసోసియేషన్ సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు, ఎంవి రమణ, జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అలుదు పారిశుధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం లేదా..?

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం అలుదు ప్రధాన రహదారి పక్కలో నిరంతరం చెత్తాచెదారంతో కంపు కొడుతుందని పలువురు విమర్శిస్తున్నారు. సరసన్నపేట ఒడిస్సా ప్రధాన హైవే రహదారి ప్రక్కనే ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని దీనికి శాశ్వత పరిష్కార మార్గాలు లేవా అని అంటున్నారు. అనేకసార్లు అధికారులు చర్యలు చేపడుతున్నా యధావిధిగా కొనసాగుతుందని రాకపోకలు సాగించే ప్రయాణికులు అంటున్నారు. అతి దారుణంగా ప్రధాన హైవే పక్కనే ఇటువంటి దౌర్భాగ్యం ఉంటే శాశ్వత పరిష్కారం ఎందుకు చూడడం లేదని పలు ప్రాంత ప్రజలు వాపోతున్నారు. దీనివలన అనేక అనర్ధాలు ఏర్పడుతున్నాయని ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు శాశ్వత పరిష్కారం చేయాలని పలువురు కోరుచున్నారు.

పేకాట శిబిరంపై దాడి..

రూ.43,800 స్వాధీనం ఎస్సై అశోక్ బాబు

విశాలాంధ్ర-జలుమూరు : మండలం రాణ పంచాయతీ గొలియాపుట్టి గ్రామంలో పేకాట శిబిరంపై ఆదివారం ప్రత్యేక పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించినట్లు జలుమూరు సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ బాబు తెలిపారు. ఈ దాడుల్లో 43,800 నగదు రెండు కార్లు 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పోలీసులకు తెలిసిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఇటువంటివి ఎక్కడ జరిగిన చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సీ హెచ్చరించారు.

ఉల్లాసంగా ఉత్సాహంగా...

ఆత్మీయ కలయిక 1987-88 టెన్త్ బ్యాచ్...

విశాలాంధ్ర-హిరమండలం : ఆత్మీయ కలయిక హిరమండలం ప్రభుత్వఉన్నత పాఠశాలలో 1987-88 సంత్సరం పదవతరగతి బ్యాచ్ ఆదివారం హిరమండలంలోని కృష్ణ వేణి కళ్యాణ్ మండపంలో ఆత్మీయంగా కలుసుకొని అనాటి జ్ఞాపకాలను చిన్న నాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అనాటి గురువులు ఏ వసంత రావు, సోమేశ్వరరావు, గోపాలరావు మాస్టర్ లనుసన్మానం చేశారు. బ్యాచ్ కు చెందిన కొంతమందిమృతి చెందడం తో శ్రద్ధాంజలి ఘటించి రెండు నిముషాలు మౌనం పాటించారు. 52 ఏళ్ళ వయసు వారు మహిళలు, పురుషులు, తాత అమ్మ మ్మ నాయినమ్మ వయసు కలవారు ఆత్మీయంగా కలవడం గొప్ప విషయం సుమారుగా 90మంది బ్యాచ్‌కు చెందిన వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి సుధాకర్, అకుల హరి, నారా శంకర్‌రావు, వై తవిటయ్య, ఎ బుచ్చి అబ్బాయి, హిర మండలం హై స్కూల్ హెచ్ ఎం టి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

అరసవెల్లి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు తయారుచేయండి

- మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఆరోగ్య ప్రదాత ప్రత్యక్ష భగవానుడైన సూర్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. ఆదివారం అరసవెల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయం కార్య నిర్వాహక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కే, ఎన్, వి, డి, వి, ప్రసాద్ రావు మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చం నాయుడు ఆయనకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా స్వామివారి దర్శనం కల్పించాలని సూచించారు. దేవాలయం అభివృద్ధిపై త్వరలోనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకు అవసరమైన అభివృద్ధికి సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.

ఫోటోగ్రఫీ వన్డే వర్క్ షాప్

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రాజపురం శ్రీశయన కళ్యాణ మండపంలో ఫోటోగ్రాఫర్స్ సర్వీస్ సొసైటీ (పి ఎస్ ఎస్) అధ్యక్షులు అరంగి గోపి ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ వన్డే వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రియేటివ్ ఇమేజెస్ వ్యవస్థాపకులు అరంగి గోపి ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీలో మెలకువలను శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ ఫోటోగ్రఫీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: మండలంలోని పలువురు వివిధ ప్రమాదాల బారిన పడి, మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నిస్సహాయులకు మేమున్నాం అంటూ డకరవలస, కొత్తకోట, రొట్టవలస, సలంత్రి, సింధువాడ, విజయరాంపురం మరియు తెలికిపెంట సచివాలయాల పరిధిలో గల పలు గ్రామలలో టీడీపీ ప్రభుత్వ ప్రతినిధిగా కూనా ప్రేమిలా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. చెక్కులు చూసిన వెంటనే వారి కళ్ళలోని ఆనందాలను చూసి ప్రేమిలమ్మ కళ్లల్లో నీరుగార్చారు. మీకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. మీసాల రామారావు, వెంకటరావు, కోర్డు నారాయణ, దపలు సింహాచలం, కొమనాపల్లి రవి, పల్లి రాము, పెడడా మనమ్మ, బసవ ఉమా మహేశ్వర రావు పలువురు టీడీపీ నాయుకులు పాల్గొన్నారు.